

# హరి మయము విశ్వమంతయు ...

పూజ్యగురువులు, శారదా జ్ఞానపుత్ర

బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారి దివ్య ఆశీస్సులతో ...

29-05-2010



**జగద్గురువులు**

## శ్రీశ్రీశ్రీ ఆది శంకరాచార్యుల

**వారి దివ్యానుగ్రహంతో**

సదాశివ సమారంభాం, శంకరాచార్య మాధ్యమాం
అస్మదాచార్య పర్యంతం, వందే గురు పరంపరామ్

శృతి స్మృతి పురాణానాం అలయం కరుణాలయం
నమామి భగవత్పాదం శంకరం లోక శంకరం.

వేంకటాద్రిం గిరిం తస్తు । ప్రార్థయేత్పుణ్యా వర్ధనమ్ ।
స్వర్ణాచల మహాపుణ్యా । సర్వదేవ నిషేవిత ।

బ్రహ్మాద యోఽపి యందేవాః । సేవన్తే శ్రద్ధయా సహ ।
తం భవన్త మహం పద్భ్యాం అక్రమేయం నగోత్తమ ।

క్షమస్వ తదఘం మేఽద్య । దయయా పాపచేతసః
త్వన్మూర్ధని కృతాఽఽవాసం । మాధవం దర్శయస్వమే ।

ప్రార్థయిత్వా నరస్త్వేవం । వేంకటాద్రిం నగోత్తమమ్ ।
తతో మృదు పదం గచ్ఛేత్ । పావనం వేంకటాచలం ।

(స్కంద పురాణం-9వ అధ్యాయం)

శ్రీ వేంకటాచల పర్వతాన్ని అధిరోహించే సమయంలో ఈ విధంగా అనుకుంటూ కొండనెక్కాలి. బంగారు శిఖరాల మయమై, సకలదేవతల చేత పూజింపబడుచున్న ఓ పర్వతరాజమా ! బ్రహ్మాది దేవతలూ నిన్ను శ్రద్ధతో ఆరాధిస్తూ ఉండగా, నేను నా పాదాలు నీపై మోపుతూ ఉన్నాను. నన్ను దయతో క్షమింపుమా ! నీ శిఖరంపై వెలసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామిని సేవించే భాగ్యం ప్రసాదింపుమా ! ... అనుకుంటూ మెల్ల మెల్లగా అడుగులు మోపుతూ కొండనెక్కాలి.

ధర్మసంస్థాపనార్థం విష్ణుమూర్తి వరాహావతారాన్ని ధరించినపుడు భూదేవి ఆస్వామిని క్రింది విధంగా స్తోత్రం చేసింది. తిరుమలపై వెలసిన శ్వేత వరాహస్వామిని క్రింది స్తోత్రంతో కీర్తించడం అత్యంత శుభదాయకం.



## భూదేవి సహిత ఆదివరాహమూర్తి

నమస్తే, దేవదేవేశ వరాహ వదనాచ్యుత
క్షీర సాగర సంకాశ ! వజ్ర శృంగ ! మహాభుజ ॥

ఉద్ధృతాఽస్మి త్వయాదేవ కల్పాదౌ సాగరాంభస ॥
సహస్రబాహునా విష్ణో ధారయామి జగంత్యహం ॥

అనేక దివ్యాభరణ । యజ్ఞసూత్ర విరాజిత
అరుణారుణాంబర ధర । దివ్యరత్న విభూషిత ॥

ఉద్యద్భాను ప్రతీకాశ పాదపద్మ నమోనమ ।
బాలచంద్రాభదంష్ట్రాగ్ర । మహాబల పరాక్రమ ।

దివ్యచందన లిప్తాంగ తప్త కాంచన కుండల
ఇంద్రనీల మణిద్యోతి హేమాంగద విభూషిత

వజ్రదంష్ట్రాగ్రనిర్భిన్న హిరణ్యాక్ష మహాబల ।
పుండరీకాభితామ్రాక్ష సామస్వన మనోహర

శ్రుతి సీమంత భూషాత్మన్.సర్వాత్మన్ । చారువిక్రమ ।
చతురానన శంభుభ్యాం । వందితాయతలోచన

సర్వవిద్యామయాకార । శబ్దాతీత । నమోనమ ।
ఆనంద విగ్రహానంత । కాలకాల । నమోనమ ।

(వరహపురాణం-2వ భాగం 1వ అధ్యాయం)



ఆజ్ఞాపాలక హనుమ